17వ వసంతంలోకి సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 7 జనవరి 2024 | పేజీలు : 10



కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిపై

## సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్

**వృత్తి నైపుణ్య విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వ భూముల పరిశీలన**

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 6): కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎనుముల రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతో ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిం చారు. అందులో భాగంగా శనివారం కొడంగల్ నియో జక వర్గంలో వృత్తి నైపుణ్య విశ్వవిద్యాలయం (స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ) ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ స్థలాలను మిగతా 3లో

# జిల్లా కోర్టుకు స్థలం, భవన సముదాయ నిర్మాణానికి కృషి చేస్తా...

- శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
- స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం



వికారాబాద్,మేజర్ న్యూస్(జనవరి06):జిల్లా కోర్టుకు స్థలం, భవన సముదాయానికి కృషి చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కోర్టు సముదాయంలోని బార్ అసోసియేషన్ నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు ఆయనను శాలువాలు, పూల బొక్కెలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన దృష్టికి వచ్చిన జిల్లా కోర్టుకు సంబంధించిన భూ సమస్య ను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ప్రస్తుతం నీటిపారుదల శాఖ వినియోగించుకుంటున్న క్యాడ్ స్థలాన్ని కోర్టు అవసరాల కోసం కేటాయించడానికి జిల్లా యంత్రానికి సూచిస్తామని తెలిపారు. బార్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు జిల్లా కోర్టు సముదాయానికి పది ఎకరాల స్థలాన్ని కేటాయించేందుకు స్థల పరిశీలన చేపడుతామని ఆయన అన్నారు. జిల్లాను అధిక నిధులను కేటాయించి అభివృద్ధి దిశగా పనిచేస్తానని ఆయన తెలిపారు. జిల్లాలోని రోడ్ల నిర్మాణాలకు గాను 400 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గతంలోనే పర్యాటక అభివృద్ధికి గాను 225 కోట్లు నిధులు మంజూరి చేయడం జరిగిందని, 25 కోట్లతోనే పనులు చేపట్టారని ఆయన అన్నారు. మిగతా 3లో




## పార్టీ నిబంధనావళిని అతిక్రమించే వారిపై చర్యలు తప్పవు

**- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 06): రంగారెడ్డి జిల్లా పరిధిలోని మున్సిపాలి టిలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్‌కు చెందిన చైర్మన్లు, మేయర్లపై ఇదే పార్టీకి కౌన్సిలర్లు, కార్పొరేటర్లు అవిశ్వాసం పెట్టాల్సి వచ్చిన సందర్భంలో విధిగా జిల్లా కాం గ్రెస్ కమిటి అనుమతి తీసు కోవాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి తెలి పారు. పార్టీ నిబంధనావళిని అతి క్రమించి సొంత నిర్ణయాలు తీసుకునే ఎంతటి వారైనా పార్టీపరంగా క్రమశిక్షణా చర్యలు తీసుకొని వారిని కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లాలోని మున్సిపాలిటిలు, కార్పొరేషన్ల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి అల్టిమేటం జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజాస మస్యలు పేరుకుపోయి అర్హులైన పేదలకు సంక్షేమపథకాలు దక్కకుండ పోయి నట్లు, ప్రస్తుతం అన్నివర్గాల ప్రజల ఆధరాభిమానాలతో మిగతా 2లో

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- నిర్లక్ష్యం వహిస్తే ప్రజల గొంతుకై ప్రశ్నిస్తాం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- కందుకూరులో 108 కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే
- బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ప్రాజెక్టు వచ్చేవరకు పోరాటం చేస్తాం



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 06):

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాటికి బీఆర్ఎస్ పార్టీ సహకరిస్తుందని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కందుకూరు మండలానికి గత ప్రభుత్వంలో మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు 108 మంది లబ్ధిదారులకు మండల సమావేశం మందిరంలో అంద జేశారు. మిగతా 2లో

# ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- కేశంపేట్ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి
- గ్రామ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి





కేశంపేట్ , మేజర్ న్యూస్ (జనవరి 6) :కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తాం ఇచ్చిన మాట కు కట్టుబడి ఉంటాం అని ప్రజా పాలన ముగింపు సమావేశంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని పాపిరెడ్డి గూడెం గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ... గతంలో కుటుంబ పాలన రాజ్యమైలిందని ప్రజలకు ఎన్నో కష్టాలు ఇబ్బందులు కలిగించారని , అందిన కాడికి దోచుకున్నారని అన్నారు. మిగతా 2లో

# ఘనంగా చూడముచ్చటగా నిర్వహించిన శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణం





కేశంపేట్ మేజర్ న్యూస్ ( జనవరి 6): మండల పరిధిలోనివేముల నర్వ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం.స్వామివారి కల్యాణం , వ్రతాలు నిర్వహించడం జరిగింది. పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాపరెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్యాంసుందర్ రెడ్డి కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి తిలకించారు.స్వామి వారి కళ్యాణం గ్రామ సర్పంచ్ మంజుల మల్లేష్ ,డిప్యూటీ సర్పంచ్ జ్యోతి రాధ కృష్ణ,లాస్యఆనంద్ రెడ్డి గారి అధ్వర్యంలో కళ్యాణ పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ దంపతులు సామూహిక వ్రతాలు నిర్వహించారు.కళ్యాణం అయిన తర్వాత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కేశంపేట జెడ్ పి టి సి విశాల శ్రావణ్ రెడ్డి , కొత్తూరు ఎంపీపీ శివశంకర్ గౌడ్ పల్లె ఆనంద్ , శ్యాంసుందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ మంజుల మల్లేష్ తో పాటు గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొని కళ్యాణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. ఆదివారం ఉదయం రెండు గంటలకు తెల్లవారు జమున రథోత్సవ కార్యక్రమం వివిధ కళాకారులు రథోత్సవం ముందు ఆటపాటలతో స్వామివారిని ఊరేగింపుతో దేవాలయం వరకు తీసుకొని పోవడం జరుగుతుంది. కన్నుల పండుగగా జరిగే జాతర ఈ కార్యక్రమానికి వేములనర్వ గ్రామ చుట్టు పక్కల గ్రామాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల వాళ్ళు కార్యక్రమంలో పాల్గొంటారని గ్రామ సర్పంచ్ మంజుల మల్లేష్ యాదవ్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి





**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన కందుకూరు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో బాధ్యతాయుతంగా ప్రజల కోసం పని చేశానని ఇప్పుడు అదే విధంగా ప్రజల తరఫున సమస్యలపై పోరాడుతానని తెలిపారు. ప్రభుత్వం ఏదైనా ప్రజల కోసం కొనసాగించాలని ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలయ్యే విధంగా కృషి చేయాలని దానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున కృషి చేస్తామని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో కొనసాగించామని వివరించారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఫార్మాసిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని దానికి ఈ ప్రాంత రైతులు భూములు త్యాగం చేశారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఫార్మాసిటీ వస్తే భవిష్యత్తులో ఈ ప్రాంత యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. కందుకూరు వరకు మెట్రో రైలు, మెడికల్ కాలేజీ ఏర్పాటుకు గతంలో ప్రకటించారని ఈ ప్రభుత్వం నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని తెలిపారు. కేసీఆర్ ప్రతి గ్రామ పంచాయతీకి 10 లక్షలు రూపాయలు నిధులు ఇస్తామన్నారని, నియోజకవర్గంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రాజెక్టులను అమలు ఏ విధంగా కృషి చేయాలని నిర్లక్ష్యం చేస్తే ప్రజల తరఫున పోరాడుతామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా గత 9 సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. ఆడపిల్లల కోసం తల్లిదండ్రులు కష్టపడవద్దని కుటుంబానికి అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లను తీసుకువచ్చారని దానితో బాల్యవివాహాలు తగ్గిపోయాయని, నేడు 70 శాతం యువతులు యూనివర్సిటీలలో విద్యను కొనసాగిస్తున్నారని తెలిపారు. తొమ్మిది సంవత్సరాలలో నియోజకవర్గంలో 16 వేల మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ద్వారా సుమారు 19 కోట్ల రూపాయలను అందించినట్లు తెలిపారు. కెసిఆర్ మానవీయ కోణంలో ఆలోచించి రైతులకు పెట్టుబడి కిందఎకరాకు నాలుగు నుండి ఐదు వేల రూపాయలు అందించారని, రైతు మరణిస్తే వారి కుటుంబానికి ఆసరాగా రైతు బీమా ఇచ్చారని గుర్తు చేశారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్ల నీరు అందించారన్నారు. కొత్త ప్రభుత్వానికి ప్రజలు అవకాశం ఇచ్చారని ప్రజలకు ఇచ్చిన హామీలైన కళ్యాణ లక్ష్మి ఒక లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందించాలని, సంక్షేమ అభివృద్ధి పథకాలను కొనసాగించడంలో సంపూర్ణ సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. రైతుబంధు, ఋణమాఫీ, ఉచిత విద్యుత్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రజల గొంతుకై ప్రశ్నిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట రాములు, తాసిల్దారు గోపాల్, ఎంపీపీ జ్యోతి పాండు, జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్, సర్పంచ్ లు ఇందిరమ్మ దశరథ, జ్యోతి చంద్రశేఖర్, సదాలక్ష్మి పుల్లారెడ్డి ,బాలమణి అశోక్ ,వసంత కృష్ణ, సరళమ్మ పాండు, రజిత ప్రవీణ్ నాయక్, రాజు కలమ్మ, గోపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్, సాయిలు, ప్రభాకర్, వరికుప్పల గోవర్ధన్, ఎంపీటీసీలు రాజశేఖర్ రెడ్డి, రాములు, సురేష్, ఇందిర దేవేందర్, నాయకులు జయేందర్ ముదిరాజ్, మేఘనాథ్ రెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, రామ్ రెడ్డి అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ముగింపు కార్యక్రమాన్ని పరిశీలించిన అడిషనల్ కమిషనర్



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 06); జనవరి ఆరవ తేదీతో ముగిసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ మీర్ పేట్ పట్టణ పరిధిలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ అడిషనల్ కమిషనర్ జాన్ శాంసన్ వార్డ్లో కమిషనర్ల వెంట పర్యటించి ప్రత్యేక పరిశీలన చేశారు. అదేవిధంగా కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి దరఖాస్తులకు సంబంధించి కంప్యూటిరీకరణ కు రిజిస్టర్ల నిర్వహణ క్రమం తప్పక నిర్వహించాలని ఆయన తెలిపారు. దరఖాస్తులను ప్రజాపాలన పోర్టల్ లో నమోదు చేయాలని చిన్న చిన్న పొరపాట్లకు సంబంధించిన తగు సూచనలు చేయడం జరిగిందన్నారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అడిషనల్ కమిషనర్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేషన్ కమిషనర్ వాణి రెడ్డి, ప్రజా పాలన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి...** కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వంలో పేదలకు బడుగు బలహీన వర్గాలకు సేవ చేయడం మే మా ఉద్దేశమని ప్రజలకు ఎలాంటి కష్టాలు రాకుండా సేవ చేయటానికి నన్ను గెలిపించుకున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని తెలిపారు. గ్రామంలో కొన్ని అభివృఎద్ధి పనులు ఉన్న విషయం గ్రామ వార్డు మెంబర్ అడుగగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఎలాంటి అభివృఎద్ధి పనులు ఉన్న జరిపిస్తామని మాట ఇచ్చారు. నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రజలను అన్ని విధాల అభివృఎద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడమే నా ఆశయమని అన్నారు. పాపిరెడ్డిగూడెంలో కొన్ని భూములు పైన దర్యాప్తు చేయించాలని అడిగిన ప్రశ్నకు.. జవాబు.. విచారణ చేయిస్తామని ధర్మం వైపు ఉంటామని అన్నారు. ప్రజలు ప్రజా పాలన పథకాలను అందరూ సద్వినియోగం చేసుకొని ముందుకెళ్లాలని గ్రామస్తులకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో నియంత పాలన అంతమై ప్రజా పాలన ప్రారంభమైందని అన్నారు.ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు, మీ సేవలు, అధికారుల చుట్టూ తిరగకుండా, ప్రభుత్వమే ప్రజల ముందుకు వచ్చి రూపాయి ఖర్చు లేకుండా అప్లికేషన్ లు తీసుకునే నూతన ఒరవడిని ప్రారంభించామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా నమ్మి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చినందుకు ప్రతి ఒక్కరికీ కృఎతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలలో ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ని పది లక్షలకు పెంచామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాపరెడ్డి ,కేశంపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ టి విష్ణువర్ధన్ రెడ్డి, కేశంపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం ,జగదీశ్వరప్ప, శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ సుందరయ్య ,సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి ,మహిళా మండల అధ్యక్షురాలు అనసూయమ్మ, వార్డు నెంబర్ రాఘవేందర్, ఎల్ సత్యం గౌడ్, మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామ్ రెడ్డి, పోమాలపల్లి ఉప సర్పంచ్ రమేష్ , మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీం, సుమన్ రెడ్డి ,శ్రీశైలం యాదవ్, బాలాజీ ,ఎంఈఓ మనోహర్, ఎంపీ డివో రవిచంద్ర కుమార్, తాసిల్దార్, ఆర్డిఓ, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వర ప్రసాద్,ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సిడిపి నాగమణి, విజయలక్ష్మి, డాక్టర్ నికిత, హెచ్ ఈ ఓ ఆంజనేయులు , ఉన్నతాధికారులు, స్థానిక ఎంపీటీసీలు, సర్పంచ్ లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నిబంధనావళిని అతిక్రమించే వారిపై చర్యలు తప్పవు

**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ప్రజారంజక పాలన సాగించే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి పెరుగుతున్న ఆధరణను జీర్ణించుకోలేని విపక్ష పార్టీల ఉచ్చులో పడకుండ ప్రజలతో పాటు కాంగ్రెస్ శ్రేణులంతా అప్రమత్తంగా ఉండాలని నర్సింహ్మారెడ్డి కోరారు. విపక్ష పార్టీలు జిల్లాలోని కొన్నిచోట్ల తమ పార్టీ ప్రజాప్రతినిధులచే అవిశ్వాస తీర్మాణాలకు ఉసిగొల్పుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటివాటిని సమర్ధవంతంగా తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ ఎల్లవేళలా సిద్ధంగా వుందని, ఒకవేళ ఎవరైనా కాంగ్రెస్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పార్టీ నిబంధనావళిని అతిక్రమించినట్లు గుర్తిస్తే వెంటనే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడంతో పాటు వారిని కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేయడం జరుగుతుందని డిసిసి అధ్యక్షులు నర్సంహ్మారెడ్డి వివరించారు.

# ప్రజా పాలన దరఖాస్తులు మొత్తం 11,211



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 6 : ఆమనగల్లు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించిన అభయహస్తం ప్రజాపాలన 6 గ్యారంటీలకు సంబంధించి 5,426 దరఖాస్తులు వచ్చాయని ఆమనగల్లు ఎంపీడీవో ఫారుక్ హుస్సేన్ తెలిపారు. అదేవిధంగా ఆమనగల్లు మున్సిపాలిటీలోని 15 వార్డులలో నిర్వహించిన గ్రామసభలలో అభయహస్తం ప్రజాపాలన మొత్తం దరఖాస్తులు 6532 రాగా అందులో 6 గ్యారంటీలకు సంబంధించి 5785 దరఖాస్తు వచ్చాయని.. 747 దరఖాస్తులు వివిధ అంశాలపై వచ్చాయని ఆమనగల్లు మున్సిపాలిటీ కమిషనర్ శ్యాంసుందర్ తెలిపారు.

# ప్రజా పాలన దరఖాస్తుల వివరాలను ఎలాంటి తప్పులు దొర్లకుండా వెబ్ సైట్‌లో నమోదు చేయాలి

● జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



డాటా ఎంట్రీ ఆపరెట్లర్లకు సుచని లిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 06)ః ప్రజా పాలనలో భాగంగా డిసెంబర్ 28 నుండి ఈనెల 6 వరకు ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఎలాంటి తప్పులు దొర్లకుండా వెబ్ సైట్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశించారు. శనివారం పరిగి మండల కేంద్రంలోని మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు స్థానిక శ్రీ సాయి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో కంప్యూటర్ ఆపరేటర్లతో నిర్వహిస్తున్న డాటా ఎంట్రీ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ....ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ శనివారం నాటికి ముగుస్తున్న సందర్భంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు ప్రక్రియను ఈనెల 17వ తేదీ వరకు పూర్తి చేయాలని అన్నారు. ఎంట్రీ చేసిన దరఖాస్తులు గల్లంతు కాకుండా పూర్తి బాధ్యతతో భద్రపరచాలన్నారు. దరఖాస్తులలో ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే దరఖాస్తుదారునికి ఫోన్ చేసి వివరాలను సేకరించా లని సూచించారు. ఫోను, రేషన్ కార్డు, ఆధార్ కార్డు నెంబర్లు పక్కగా నమోదు చేయాలని, రోజుకు రెండు షిఫ్టులలో పది మంది చొప్పున పగలు రాత్రి పనిచేసి వేగవంతంగా పనులను పూర్తి చేయాలని సూచించారు. జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను సన్మానించిన న్యాయవాది పి. ఆనంద్



వికారాబాద్ రూరల్, మేజర్‌న్యూస్ (జనవరి 06)ః తెలంగాణ రాష్ట్ర శాసనసభ మూడవ సభాధిపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ని ఎంఆర్‌పిఎస్ నాయకులు, న్యాయవాది పి. ఆనంద్ పర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం వికారాబాద్ జిల్లా న్యాయవాదుల సమావేశానికి హాజరైన ఆయనను సంఘం తరఫున సన్మానించారు. ఆయనతో పాటు ఎన్ పరశురాం, న్యాయవాది కే సాయిరాం పాల్గొన్నారు.

## ఇస్తేమా బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఎన్.కోటి రెడ్డి



ఇస్తేమా బందొబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పి కోటి రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 06)ః పరిగి పట్టణంలో మూడు రోజుల పాటు జరుగుతున్న ఇస్తెమా కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా శనివారం మొదటి రోజు వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి బందో బస్తు ఏర్పాట్లను పరిశీలించారు. పరిగి డిఎస్పీ కరుణ సాగర్ రెడ్డి, సిఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కాచిగూడ బద్రుకా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 06): మండలంలోని చౌదరిగూడ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కాచిగూడ బద్రుకా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శనివారం సందర్శించారు. విద్యార్థులకు వ్యక్తిత్వ, పాటలు, నృత్య పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు డా.కె.మమత, ఇ.వి.సి. ఎం శాస్త్రీ, వాలంటీర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

● పరిగి ఎంపిపి అరవింద రావు



పరిగి మేజర్ న్యూస్ (జనవరి 06)ః ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని పరిగి మండల ఎంపిపి అరవింద రావు అన్నారు. ప్రజా పాలన గ్రామసభలో భాగంగా శనివారం పరిగి మండల పరిధిలోని రంగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజల నుండి ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి విజయ నాయక్, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి జేఎం విశ్వతేజ, ఆయా పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాల దరఖాస్తు గడువు పెంపు

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్



పరిగి మేజర్ న్యూస్ (జనవరి 06)ః వచ్చే విద్యాసంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 5తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు గడువును ఈ నెల 20 వరకు పొడిగించినట్టు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరిగి ప్రిన్సిపల్ వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులని స్పష్టంచేశారు. ఫిబ్రవరి 11న రాతపరీక్ష నిర్వహించి, మెరిట్, రిజర్వేషన్ల ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తామని వెల్లడించారు. వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 1800 425 45678, www.tgcet.cgg. gov.in, http://www.tgcet.cgg.gov. in సంప్రదించాలని సూచించారు.

## పీరంపల్లిలో ఇంటింటికి శ్రీరాముని అక్షింతలు



ఇంటింటికి అక్షితలు పంపిణీ చేస్తున్న రామభక్తులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 06)ః ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతలు అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ఆహ్వానం మేరకు శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి శ్రీరామ స్పర్శ అక్షింతలు పంపిణీ చేయడం జరిగింది. శ్రీరామ జన్మభూమి కరపత్రం, డోర్ స్టిక్కర్, శ్రీరాముని చిత్రపటం అందజేయడం జరిగింది. ఈనెల 22 నాడు అయోధ్యలో జరుగు శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దీపావళి పర్వదినం జరుపుకోవాలని అదేవిధంగా 22 వ తేదీన సాయంత్రం ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించాలని భక్తులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ భక్తులు సత్యనారాయణ, కే.బి రాజు, చింతకాయల బసప్ప, సుంకు మల్లేశం, మురళికృష్ణ, జంగయ్య, బాలయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టుకు స్థలం, భవన సముదాయ నిర్మాణానికి కృషి చేస్తా...

మొదటిపేజీ తరువాయి...



సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు

★నా జీవితం మీకు అంకితం.. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

నా జీవితం మీకు అంకితం..మీ కష్టసుఖాల్లో నేనుంటా అని సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. మీ మన్ననలను పొందుతా.. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం 6 గ్యారెంటీలను అర్హులైన ప్రజలందరికీ చేరుస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన వాగ్దానాలను నెరవేరుస్తూ సమస్యల పరిష్కార దిశగా అందరినీ భాగస్వాములను చేస్తూ ముందుకు వెళ్తానని ఆయన పేర్కొన్నారు. కోటిపల్లి ప్రాజెక్టులో బోటింగ్ సౌకర్యం కల్పించడం వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కోటిపల్లి ప్రాజెక్టుకు రోడ్డు సౌకర్యాన్ని మెరుగుపరుస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, తెలంగాణ బార్ అసోసియేషన్ కౌన్సిల్ మెంబర్ అనంతసేన్ రెడ్డి, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు బసవరాజ్, గోవర్ధన్ రెడ్డి, యాదవ రెడ్డి, సంపూర్ణ ఆనంద్, మాధవరెడ్డి మహమ్మద్ రఫీ, ఇతర న్యాయవాదులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి ఫోకస్

మొదటిపేజీ తరువాయి...

తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రాణి కుముదిని, వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కొడంగల్, బొంరాస్‌పేట్ మండలాల్లో పర్యటించారు. కొడంగల్ మండల పరిధిలోని బుల్కాపూర్‌లో ప్రభుత్వ స్థలాలను అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ (కడా) ప్రత్యేకాధికారి కుంచాల వెంకట్‌రెడ్డి, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్‌వీకే నగేశ్, టెక్నికల్ ఎడ్యూకేషన్ జాయింట్ డైరెక్టర్ రాజేందర్‌సింగ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల నుండి పంటల రక్షణకు చర్యలు

★ వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ సునీత, డాక్టర్ శేఖర్



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 06)ః వన్యప్రాణుల శర నుండి పంటలను ఎలా కాపాడాలో రాష్ట్ర వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ సునీత డాక్టర్ శేఖర్ రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. మండల కేంద్రంతో పాటు తిరుమలపూర్ గ్రామాలలో పర్యటించి పంటలను ఎలా కాపాడుకోవాలో రైతులకు సూచించారు. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలను సలహాలు ముఖ్యంగా అడవి పందులు దున్నలు వంటి కృర జంతువుల బారి నుండి పంటలను కాపాడుకోవాలన్నారు. సోలార్ పెన్సింగ్ టపాసుల శబ్దం తుపాకీ విధానాలను ఎలా ఉపయోగించాలో చూపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తులసీరామ్, తిరుమలపూర్ సర్పంచ్ కమ్లిబాయ్ పెంటయ్య, ఏఈఓ రాంబాబు, శిరీష, రైతులు, భాష, మోహన్, రామచందర్, బాలకృష్ణారెడ్డి, రహీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభలకు ప్రజలనుండి విశేష స్పందన

### - డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 06): తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం గత నెల 28 నుండి శనివారం వరకు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలకు ప్రజల నుండి విశేషస్పందన లభించి కార్యక్రమం విజయవంతమైందని డిసిసి అధికార ప్రతినిధి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గ్రామసభలో ప్రజల నుండి అందిన దరకాస్తులను సంబంధితశాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు. కడ్తాల్ మండల కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అభయహస్తం పథకం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజుల పాటు గ్రామసభల ద్వారా దరకాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ గ్రామసభల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహలక్ష్మి పథకం, రైతుభరోసా,గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు అధికారులకు అందించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే, తప్పకుండా నేరవేర్చుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండురోజుల్లోనే మహాలక్ష్మి పథకం ద్వార మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందని, పేదలకు 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం కోరకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని గుర్తుచేశారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా. రాష్ట్రంలోని అర్హులైన లబ్దిదారులకు 100 రోజుల వ్యవధిలో సంక్షేమ పథకాలు అందించాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిందని శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల కోఅప్షన్ సభ్యుడు ఎం.డి జహంగీర్‌బాబా, కాంగ్రెస్ నాయకులు కేశని బుచ్చయ్య, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలికి ఘనంగా వీడ్కోలు



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 06): కందుకూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లేమూరులో పూర్వ ప్రధానోపాధ్యాయులు టి. అరుంధతికి పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు. శనివారం పాఠశాలలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు హెచ్. నరసింహ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లేమూరు గ్రామ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువజనులు పెద్ద ఎత్తున పాల్గొని అరుంధతిని పెద్ద సన్మానించారు. అరుంధతి కందుకూరు మండలంలోని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా కూడా పనిచేశారు. భవిష్యత్తులో విద్యార్థులకు పెద్ద ఎత్తున సేవలు చేసి మంచి పేరు హోదా పొందాలని కార్యక్రమం లో పాల్గొన్న వారందరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి. మాధవి, జి నర్సింహులు, ఎండి మూర్తుజా, పి. వెంకటేశం, సాయి విజయలక్ష్మి, పద్మ , అనిత ,కల్లేశ్ , లేమూరు కాంప్లెక్స్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో ప్రజాలపాలన కార్యక్రమం



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 06)ః తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని 19వ వార్డులో ప్రారంభించగా ముఖ్యఅతిధిగా మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డులోని స్థానికులు 6 గ్యారె ంటీలకు సంబంధించి పలు దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ పాల్గుణకుమార్, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు బుద్దొలు శ్రీరాములు, కౌన్సిలర్ వసంత్ చౌహన్, లక్ష్మినారాయణ, నాయకులు తేజ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పలు డివిజన్‌లో సి సి నిర్మాణ పనులు



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 06); బడంగ్ పేట్ లోని పలు డివిజన్లో సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్ తోపాటు అధికారులు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ, 18వ డివిజన్ల కార్పొరేటర్ల ఆధ్వర్యంలో గ్రీన్ హోమ్స్ కాలనీ, సాయి నగర్ ఫేస్ 1 కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేషన్ మేయర్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు సూచించారు. సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు కలిగి ఉండాలి అని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, 18వ డివిజన్ కార్పొరేటర్ బండారి మనోహర్, కార్పొరేషన్ అధికారులు డి ఈ జ్యోతి రెడ్డి, ఏ ఈ వినీల్ గౌడ్, కాలనీవాసులు , యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 06) : మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, అధికారులు స్పందించి వెంటనే ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేకపోవడం వలన ఇబ్రహీం పట్నం లోని డాగ్ బంగ్లాలో ఉన్న ఆధార్ సెంటర్‌కు ఉదయం 5 గంటలకే వెళ్లి క్యూ లైన్‌లో పిల్ల పాపలతో రోజు మొత్తం వేచి ఉంటున్నారని, ప్రభుత్వం ప్రవేశపెట్టే అన్ని సంక్షేమ పథకాలకు, రేషన్ కార్డులో కుటుంబంలోని ప్రతి ఒక్కరి వేలి ముద్ర ఉండాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ఆధార్ సెంటర్‌కు భారీగా చేరుకుంటున్నారని, ఐదు వందల గ్యాస్ పొందాలంటే ఈ కేవైసీ చేయించుకోవాలని గ్యాస్ సరఫరా చేసే కంపెనీలుత పిలుపునివ్వడంతో ప్రజలు పెద్ద ఎత్తున ఆధార్ సెంటర్‌లకు పరుగులు పెడుతున్నారని, రేషన్ కార్డులో పేరుండి ఈకేవైసీ చేయించుకోని వారికి ఈ నెల 31 వరకు ప్రభుత్వం గడువు ఇవ్వడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. అధికార పార్టీలో ఉన్నా ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

## బీజేఎంసీ సన్‌సిటీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి : కార్పొరేటర్ నాగుల స్రవంతి నరేందర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 06) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సన్‌సిటీ లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కార్పోరేషన్ 19 వ వార్డు కార్పొరేటర్ నాగుల స్రవంతి నరేందర్ టౌన్‌ప్లానింగ్ అధికారులను కోరారు. ఈ మేరకు శనివారం బీజాపూర్ హైవేకు ఆనుకొని నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ టౌన్‌ప్లానింగ్ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఇటీవల స్థానికంగా నిర్మాణం జరుగుతున్న నిర్మాణానికి నోటీసులను అందజేశారన్నారు. ఆ నిర్మాణానికి ఆనుకొని చేపడుతున్న నిర్మాణంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆమె ప్రశ్నించారు. నిర్మాణదారుడు అధికారులకు ఏమైనా భారీగా ముడుపులు అందించారా అనే సందేహం కలుగుతుందని ఆరోపించారు. వెంటనే సన్‌సిటీ ప్రధాన కూడళ్లు నిర్వహిస్తున్న నిర్మాణంపై చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు.

## రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

### -సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, సొసైటి చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 6) ః రజక సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, చేవెళ్లసహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డిలు అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో రజక సంఘం కాలనీలో రజక సంఘం భవన్ నిర్మాణం కోసం చేవెళ్ల సర్పంచ్, సొసైటి చైర్మెన్‌లు స్వంత స్థలం 166 గజాల్లో సుమారు రూ.25లక్షల స్వంత నిధులతో పనులు చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... చేవెళ్ల గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. చేవెళ్ల గ్రామంలో ఏ సమస్య వచ్చిన పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రజక సంఘం అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు జంగన్నోళ్ల హరికృష్ణ, మల్గారి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, రజక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, వినోద్‌కుమార్, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## స్కూల్ విద్యార్థులకు హెల్మెట్లు రక్షణ కవచం షేక్ అఫ్జల్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి06):స్కూల్ కి వెళ్లే విద్యార్థులకు హెల్మెట్లు రక్షణ కవచంగా పనిచేస్తాయని అన్నారు 21వార్డ్ కౌన్సిలర్ షేక్ ఫమిద అఫ్జల్.జల్ పల్లి మున్సిపాలిటీ వాదియే ముస్తఫా బస్తిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆల్ ఇండియాస్ హెడ్ ఇంజ్యూరీస్ ఫౌండేషన్, సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం చిన్నారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ. స్కూల్లకు వెళ్లే చిన్నారులకు వారి తల్లిదండ్రులు రక్షణ కవచంగా హెల్మెట్లను ధరింప చేయాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటి నుండి తమ పిల్లలను వాహనాల పైన స్కూల్ కి తీసుకెళ్లే క్రమంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. వాహనాలపై వెళుతూ కింద పడితే చిన్నారులకు గాయాలు అయినా సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. అలాంటి వారి కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి హెల్మెట్లు పంపిణీ చేయడం ప్రత్యేక అభినందనీయమన్నారు. కావున స్కూల్ కి వెళ్లే విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు వహించాలని చిన్నారులకు కూడా హెల్మెట్లు ధరింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం రామానుజన్, పాఠశాల హెచ్ఎం మస్రత్, టీచర్లు హర్షియా, చైతన్య, అమర్ నాథ్ పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను

# సద్వినియోగం చేసుకోవాలి

### యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు



దరఖాస్తులను స్వీకరిస్తున్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు, కౌన్సిలర్ సాయిప్రసన్న

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 6): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.కృష్ణంరాజు, మున్సిపల్ కౌన్సిలర్ సాయిప్రసన్న అన్నారు. శనివారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో అధికారులు నిర్వహించిన ప్రజాపాలనలో అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్కప్ప, యు.రమేశ్‌బాబు, దస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 6): తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, నాయకులు వెంకటయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, ప్రకాశ్‌రాజ్, సాయిలు, మల్లికార్జున్ తదితరులు కలిశారు. శనివారం తాండూర్‌లో ఎమ్మెల్యేను వారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో లబ్ధిదారుల నుండి

# దరఖాస్తుల స్వీకరణ



భవనమ్మతండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్, సర్పంచ్

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ ( జనవరి 6): మండల పరిధిలోని భవనమ్మతండాలో శనివారం నిర్వహించిన ప్రజాపాలనలో అధికారులు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా సర్పంచ్ గోవింద్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తాండూరులో ప్రజా పాలన ప్రోగ్రామ్‌కు

# ప్రజల నుండి మంచి స్పందన లభించింది

- ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తాం
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



ప్రోగ్రాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తాండూరు మేజర్ న్యూస్ ( జనవరి 06): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా అమలుకు శ్రీకారం చుట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తాం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాల దరఖాస్తులకు ప్రజల్లో మంచి స్పందన లభించింది అని ఆయన అన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకున్నారని వారి నమ్మకానికి అనుగుణంగా అన్నీ పథకాలను అమలు చేస్తాం అని అన్నారు. ప్రజా పాలన ప్రోగ్రామ్‌లో భాగంగా శనివారం నాడు తాండూరు మున్సిపాలిటీ లోని 34, 35, 36. వార్డుల్లో కార్యక్రమాలు చేపట్టి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ కార్యక్రమంకు మంచి ఆదరణ వచ్చిందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే కొన్ని పథకాలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తి కావడంతో ఒక్కొక్కరి డాటాలను ఎంట్రీ చేయడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అంతకు ముందు వాల్మీకి నగర్ లో గల శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆర్‌డిఓ శ్రీనివాస్ రావు, మున్సిపల్ చైర్మన్ స్వప్న, కౌన్సిలర్స్ ప్రభాకర్ గౌడ్, నీరజ బాల్ రెడ్డి, మాజీ చైర్మన్ సునీత సంపత్, నేతలు దార సింగ్ అబిన్ లలా, వేణు బాల్ రెడ్డి మల్లీ ఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.



జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

# టిపిజెఎంఎ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా కె.శ్రీనివాస్ (వికారాబాద్) ఏకగ్రీవ ఎన్నిక

- ప్రైవేట్ కళాశాలలకు ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా
- టిపిజెఎంఎ నూతన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్



వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి06):తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం (టిపిజెఎంఎ) ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా వికారాబాద్‌కు చెందిన కె.శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్ బండ్లగూడలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కో ఆర్డి నేటర్‌గా టిపిజెఎంఎ రాష్ట్ర అధ్యక్షులు గౌరి సతీష్,కోర్ కమిటీ సభ్యులు బాలక్రిష్ణ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారథిలు హాజరయ్యారు. ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావే శంలో ప్రైవేట్ జూనియర్ కళాశాలల పలు సమస్యలపై చర్చించారు. అనంతరం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా కార్యవర్గ ఎన్నిక జరిగింది.అధ్యక్షులుగా కె.శ్రీనివాస్( వికారాబాద్),ప్రధాన కార్యదర్శిగా ఎం.ఇంద్రసేనారెడ్డి (మేడ్చల్ మల్కాజిగిరి), కోశాధి కారిగా శ్రీను(రంగారెడ్డి), ఉపాధ్య క్షులుగా చంద్రకాంత్, అంజనేయు లు,సంయుక్త కార్యదర్శులుగా ఎం.భాస్కర్,యు.సురేంద్ర నాథ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా శశిధరరెడ్డి లు ఎన్నికయ్యారు.జిల్లా సలహాదా రులుగా రంగారావు,ఎల్. ఎస్.ఎన్. మూర్తి లను ఎన్నిక చేశారు.స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటి(ఇ.సి) మెంబర్స్‌గా గౌరి సతీష్( రంగారెడ్డి), ఎ.రాజవర్ధన్ రెడ్డి( వికారాబాద్), జి.అమరనాథ్ రెడ్డి( మేడ్చల్ మల్కాజిగిరి)లను ఎన్నిక చేయడం జరిగింది.ఈ సంధర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కె.శ్రీనివాస్ మాట్లాడుతూ..... ప్రైవేట్ కళాశాలకు ఉన్న పలు సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా గత పది సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ట్యూషన్ ఫీజు పెంపు కోసం,కళాశాలలు అఫిలియేశన్ లో ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వానికి నివేదించి పరిష్కారానికి కృషి చేస్థామన్నారు.ఈ సమావేశంలో రంగారెడ్డి, వికారాబాద్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలలోని వివిధ జూనియర్ కళాశాలల యాజమా న్య సభ్యులు పాల్గొన్నారు.



టిపిజెఎంఎ నూతన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం.

## పండుగ సాయన్న ముదిరాజ్

# విగ్రహం ఆవిష్కరణకు ముమ్మర ఏర్పాట్లు

- ఇప్పాయిపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గాదే రామయ్య

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 06): కుల్కచర్ల మండల పరిధిలో ఇప్పాయిపల్లి గ్రామంలో పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహం నెలకొల్పేందుకు ఈనెల 10న ఇప్పాయిపల్లి ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఇప్పాయిపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గాదే రామయ్య అన్నారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ... ముదిరాజ్ కులస్తులంతా సంకటితమై పండగ సాయన్న ముదిరాజ్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే దిమ్మెను నిర్మానించి పండుగ సాయన్న విగ్రహాన్ని కూడా తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, విగ్రహ



దాత జాతీయ ముదిరాజ్ సభ కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, కుల్కచర్ల ఎంపిపి సత్య హ రిచ ంద్ర , కుల్కచర్ల జడ్పిటిసి రాందాస్ నాయక్, సీనియర్ న్యాయవాది బలముకుందం, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు గొట్టిముక్కల శ్రీనివాస్, కుల్కచర్ల మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చంద్రలింగం, హాజరు అవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల ముదిరాజ్ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## అయోధ్య శ్రీ రాముని అక్షింతలను మాజీ హోం మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ కుటుంబ సభ్యులకు అందజేసిన ఆలయం నిర్వాహకులు



మహేశ్వరం, మేజర్ న్యూస్ (జనవరి 6):అయోధ్య శ్రీ రాముని అక్షింతలను మాజీ హోం మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ కుటుంబ సభ్యులకు ఆలయం నిర్వాహకులు పంపిణీ చేశారు.శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే ।సహస్రనామ తత్తుల్యం రామ నామ వరాననే ॥శనివారం శ్రీరామ జన్మభూమి ప్రాణప్రతిష్ట కోసం అయోధ్య శ్రీ రాముడి దగ్గరి నుండి వచ్చిన పూజిత అంక్షింతల కలశాని తుక్కుగుడా నివాసానికి మాజీ హోం మంత్రివర్యులు తూళ్ల దేవేందర్ కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.పూజించిన అక్షింతలు, మందిరం నమూనా,కరపత్రం అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను.అలాగే జనవరి 22 సాయంత్రం ఇంట్లో కనీసం ఐదు దీపాలు వెలిగించి దీపోత్సవం పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్ ఈనెల 22వ తేదీన అయోధ్యలో భవ్యమైన, దివ్యమైన శ్రీ రామమందిరం ప్రారంభోత్సవం అవుతున్న గొప్ప శుభ సందర్భంగా మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు ప్రజలందరూ శ్రీరామ్ జ్యోతి వెలిగించి ఘనంగా దీపావళి పండుగ జరుపుకోవాలని కోరారు.

### మక్తమాధారం ప్రజాపాలన గ్రామసభకు

## చివరిరోజు 440 దరఖాస్తులు

★ప్రజల నుండి దరకాస్తులు స్వీకరణను ప్రారంభించిన సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 06): కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామపంచాయతిలొ శనివారం సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభ ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ప్రజాపాలన గ్రామసభల చివరిరోజున రాష్ట్రప్రభుత్వం అమలుచేసే గ్యారేంటీ పథకాలకు సంబంధించి అధికారులకు ప్రజల నుండి 440 దరకాస్తులు అందినట్లు సర్పంచ్ సులోచనసాయిలు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందించేలా చూడాలని ఈ సందర్భంగా సర్పంచ్ సులోచనసాయిలు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గణేష్, ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, వార్డు సభ్యులు నింగ్యారి యాదగిరి, కవిత నారాయణ, మహేష్‌గౌడ్, గ్రామకార్యదర్శి రాజు నాయక్, కారోబార్ శ్రీకాంత్ జ్యోతి గ్రామస్థులు కృష్ణయ్య, జంగయ్య, బిక్షపతి, మల్లేష్, చందుపాల్గొన్నారు.

### ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కౌన్సిలర్ యాదమ్మ



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 06) : ప్రజలు ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ యాదమ్మ అన్నారు. శనివారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీల దరఖాస్తు పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల కోసం తీసుకువచ్చిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అర్హులందరికీ పథకాలు అందుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కిషోర్ యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో అంబేద్కర్ నగర్



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 06); మీర్పేట్ లోని అంబేద్కర్ నగర్ అభి వృద్ధి పనులతో ముందుకు సాగుతున్నామని కార్పొరేటర్ బి. బాలమణి అన్నారు .మీర్పేట్ మున్సిపల్ కార్పొ రేషన్ లోని 19వ డివిజన్ కార్పొరేటర్ బైగళ్ల బాలమణి ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ కాలనీలో మరో 50 ఏళ్ల వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా డ్రైనేజీ సిసి రోడ్ల పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కార్పొ రేటర్ బైగళ్ల బాలమణి మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహ కారంతో సుమారు రెండు కోట్ల రూపాయల పనులు ఇప్పటివరకు చేశామని ఇంకా చేయవలసిన పనులు ఉన్నాయని అన్నారు. అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనము గాయత్రీ నగర్ కాలనీ అసోసియేషన్ బిల్డింగు త్వరలోనే ప్రారంభిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కందాల బాబు, కాలా కుమార్, బాలరాజు, శ్రీకాంత్, అంబేద్కర్ నగర్ అధ్యక్షుడు బైగళ్ల ఓం ప్రకాష్, కాలనీవాసులు మహిళలు పాల్గొన్నారు.

## వందశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యం

★ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 06) : త్వరలో జరగనున్న ఇంటర్ వార్షిక పరీక్షలో వందశాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య అధ్యాపకులకు, విద్యార్థులకు సూచించారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఫలితాలలో జిల్లాల్లోనే ప్రథమస్థానం సాధించినప్పటికీ మళ్లీ ప్రథమ స్థానాన్ని సాధించేందుకు ప్రతి రోజు స్టడీ అవర్స్‌ను నిర్వహించి కళాశాల పేరు నిలబెట్టాలని కోరారు. ఈ సమావేశంలో అధ్యాపకులు ఆనంద్, సంపత్ కుమార్, మురళీ మోహన్, రాజిమణి, వెంకట రమణ రెడ్డి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

–సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 6) ః అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని చేవెళ్లసర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా శనివారం చివరి రోజు కావడంతో దరఖాస్తుల స్వీకరణ పర్యవేక్షించి గ్రామస్థుల నుంచి గ్రామ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలు అందిస్తామన్నారు. ప్రజలు అందించిన దరఖాస్తులను త్వరలో అధికారులు పరిశీలించి అర్హులైన ప్రతి లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందిస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుతం అని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్లారి మల్లారెడ్డి, పంచాయతీ సెక్రటరీ వెంకట్‌రెడ్డి, వీవీవో వర్కర్స్, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బైరాగిగూడ నుంచి నార్సింగి వెళ్లే దారిపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలి : ఏసీఎఫ్ బీజేఎంసీ సభ్యులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 06) : బైరాగిగూడ నుంచి నార్సింగి వెళ్లే రహదారిపై కొంత మంది చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ఆఫ్ బీజేఎంసీ సభ్యులు వినయ్‌రెడ్డి, నదీమ్, నరేందర్ బాబులు కార్పోరేషన్ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్థానికంగా చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, వేసిన తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామన్నారు. ఈ విషయంపై ప్రత్యేకంగా చెత్త వేసిన వెంటనే యుద్ద ప్రతిపాదికన త రలించాలని కమిషనర్‌ను కోరారు. చెత్త వేసే వారిని గుర్తించి శాఖ చర్యలు తీసుకునే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విషయంలో అవసరం అయితే ఆర్థిక సహకారం అందించడానికి ఉపాధ్యాక్షుడు వినయ్‌రెడ్డి, నరేందర్‌బాబులు హామీ ఇచ్చారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 06)ః మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రుద్రకుమార్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని కార్మికులతో కలిసి శనివారం పుప్పాలగూడలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తరువాత అయిన ప్రభుత్వాలు కార్మికులను అర్థంచేసుకొని వారికి వసతులు కల్పిస్తాయి అనుకుంటే కనీసం పట్టించుకొలే దని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఎలాంటి సౌకర్యం కల్పించలేదని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అన్నారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయిన కార్మికులను దృష్టిలో పెట్టుకొని అందరికి 10 లక్షల రూపాయల ఇన్సురెన్సు సౌకర్యం కల్పించాలని, సుప్రీం కోర్డు తీర్పు ప్రకారం కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగం పర్మినెంట్ చేయాలని అయన కొరారు. ఈ కార్యక్రమంలో సీఐటియు గండిపేట మండల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్, ఎం.అశోక్, ఆర్ వీరేష్, చంద్రకళ, సుగుణమ్మ, లక్ష్మీ, భారతి, లావణ్య, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 5వ రోజున రాముల వారి అక్షింతలు అందజేత..



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 06)ః అయోద్య రామ మందిరం నుండి వచ్చిన శ్రీరాముని అక్షింతలు శనివారం 5వ రోజు మణికొండ మున్సిపల్‌లోని హనుమాన్‌నగర్, షిరిడినగర్ కాలనీలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ అక్షింతలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బీరప్ప, మాజీ వార్డు సభ్యులు పి.రవి, నాయకులు నరసయ్యాచారి, బి.రవికాంత్‌రెడ్డి, బి.బీర ప్ప, కె. రవీందర్‌రెడ్డి, జి.వినోద్, జి.మాధవ్, సి. సుధాకర్‌గౌడ్, కె.బీరప్పు, బి. ఇందిరా, రంగనాయకమ్మ, కాశితో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 06) : ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల దరఖాస్తు పత్రాలను స్వీకరిస్తున్న బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్

## యంనంపేట్ రంగనాయక వెంటేశ్వర స్వామి పల్లికి సేవలో

# మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 06) : పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ శ్రీ బునీల సమేత రంగనాయక వెంకటేశ్వర స్వామి ఆలయంలో పల్లకి సేవ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డితో కలసి శనివారం పల్లకి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దాత బోయపల్లి మల్లారెడ్డి లక్ష్మి ఏర్పాటు చేసిన అన్నధానం కార్యక్రమంలో పాల్గొన్ని భక్తులకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన్ రెడ్డి, ఆలయ ఈఓ భాగ్యలక్ష్మి, కౌన్సిలర్లు నర్రి ధనలక్ష్మి, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ బాలేష్, నాయకులు బోయపల్లి సత్తిరెడ్డి, నర్రి కాశయ్య, అబ్బవతి నర్సింహా, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, పోలగోని రాజేష్ గౌడ్, ఆకిటీ బాల్‌రెడ్డి, బొక్క బుచ్చిరెడ్డి, చంద్రారెడ్డి, సురేష్ గౌడ్, వెంకటస్వామి, మిసాల రాజేష్, రామకృష్ణ చారీ, రవికాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



అన్నధాన కార్యక్రమంలో అన్నం వడిస్తున్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి

## తారు రోడ్డు వేయడంతో

## మా గ్రామ ప్రజల కల నెరవేరింది

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 06)ః
మా గ్రామానికి తారు రోడ్డు వేయడంతో గ్రామ ప్రజల కల సహకారం అయిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చేన్గోముల్ బార్లపల్లి రేగడి మామిడిపల్లి వరకు వెళ్లే రోడ్డు సుమారు రెండు కోట్ల 90 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెరాస ప్రభుత్వ హాయంలోనే గ్రామాలకు మహర్దశ వచ్చిందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి చొరవతో మా గ్రామాలకు తారు రోడ్డు వేయడం జరిగిందని తెలిపారు. మా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో వర్షాకాలం ఎన్నో ఇబ్బందులు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నాలుగు నెలల క్రితమే రోడ్డు వెయ్యాలనుకున్నప్ప టికీ ఎన్నికల కోడ్ రావడంతో కాస్త ఆలస్యమైందని తెలిపారు. మా గ్రామాలకు తారు రోడ్డు వేయడంతో ఈ ప్రాంత ప్రజల ఎన్నో రోజుల కల నెరవేరిందని ఆకాంక్షించారు. అధికారంలో ఉన్న లేకపోయినా ఎల్లప్పుడు ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి, పాండురంగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, దుర్గా రెడ్డి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతాప్‌సింగారంలో ఘనంగా విద్యార్థులు

## స్వయం పరిసాలన దినత్సోవం వేడుకలు



స్వయం పరిపాలన సందర్భంగా ఉపాధ్యయులతో విద్యార్థులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 06) : ఘట్‌కేసర్ మండలం ప్రతాప్ సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘణంగా జరుపుకున్నారు. ఈ మేరకు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు ఎం.రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వయం పాలనతో ఉపాద్యా వృత్తితో పాటు మరెన్నో సామాజిక విషయాల పట్ల అవగాహణ వస్తుందని తెలిపారు. ఈ మేరకు స్వయం పరిపాలన కార్యక్రమంలో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రోల్ డ్రాఫ్ట్ పబ్లికేషన్‌లో ఏమైనా ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉంటే 22వరకు తెలియజేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి06)ఃఎలక్ట్రోల్ డ్రాఫ్ట్ పబ్లికేషన్ లో ఏమైనా ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉంటే ఈనెల 22వ తేదీ వరకు తెలియజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. శనివారం ఆయన కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విడుదల చేసిన ఎలక్ట్రోల్ డ్రాఫ్ట్ పబ్లికేషన్ లో ఏమైనా ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉంటే ఈనెల 22వ తేదీ వరకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. అభ్యంతరాలను స్వీకరించి పరిశీలన అనంతరం తుది ఓటరు జాబితాను ఫిబ్రవరి మాసం 8వ తేదీ నాడు ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల ప్రతినిధులకు డ్రాఫ్ట్ ఓటరు జాబితాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్,వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సల్లంగా చూడూ ఎల్లమ్మ తల్లీ

- ముద్దాయిపేట్ ఎల్లమ్మను దర్శించుకుని పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 06)ః మండల పరిధిలో ముద్దాయిపేట్ గ్రామంలో ప్రత్యేకంగా వెలిసిన దేవాలయంలో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి శ్రీ రేణుకా ఎల్లమ్మను దర్శించుకున్నారు. ఆలయంలో వెలసిన రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారికి కోరుకున్నారు. జాతరలో పాల్గొన్న రోహిత్ రెడ్డిని ఆలయ కమిటి సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మధుసూదన్ రెడ్డి,బసిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, బుచ్చయ్య,ఆసిఫ్,అశోక్ రెడ్డి, కృష్ణయ్య, అమర్నాథ్ రెడ్డి, సాయిలు, రామచంద్రారెడ్డి, వెంకటేష్, కృష్ణ, రాములు, శేఖర్ రెడ్డి, లాలు, విక్రాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీయడానికి ఫుడ్ ఫేస్టివల్ – ప్రిన్సిపాల్ రమ్యా మాధురి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 06) : విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఫుడ్ ఫేస్టివల్ కార్యక్రమం ఎంతో దోహద పడుతుందని ప్రిన్సిపాల్ రమ్యా మాధురి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామ పరిధిలోని జేఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో విద్యార్థుల ఫుడ్ ఫేస్టివల్ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఫుడ్ ఫేస్టీవల్‌లో పాల్గొనడం వలన పోషకాహారం, జంక్‌ఫుడ్ పట్ల అవగాహన పెరుగుతుందని అన్నారు. అంతే కాకుండా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను గుర్తించ వచ్చునని, పాఠశాలలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంతో పాటు వారికి వివిధ రంగాలలో నైపుణ్యత పెంపోందించే విధంగా యాజమాన్యం తీర్చిదిద్దుతుందని గుర్తు చేశారు. ఫుడ్ ఫేస్టివల్‌లో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అకౌంటేంట్ స్వప్న, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది స్వప్న, ప్రసన్న, శిరీష్, సీతల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘణపూర్ గ్రామం ఫకీర్‌టెక్యా తండాలో గడప గడపకు శ్రీరాముడి అక్షింతలు పంపిణీ



ఇంటింటికి శ్రీ రాముడి అక్షింతలు పంపిణీ చేస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 06) : ఘట్‌కేసర్ మండలం ఫకీర్‌టెక్యా తండాలో అయోధ్య రామయ్య అక్షింతలకు ప్రత్యే పూజల అనంతరం ఊరేగింపుగా కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నానావత్ శివాజీ నాయక్ శనివారం ఇంటింటికి అక్షింతలతో పాటు శ్రీ రాముడి చిత్రపటాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తండా నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే

# ప్రజా పాలన కార్యక్రమం

- పాల్గొన్న సర్పంచ్ జయమాదాసు, తహసిల్దార్ రమాదేవి



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 06)ః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 6 గ్యారంటీ పథకాలను అర్హులైన పేదలందరికీ అందించాలని సర్పంచి జయమాదాస్ అన్నారు. మండల పరిధిలోని అంగడిచితంపల్లి గ్రామంలో శనివారం ప్రజాపాలన కార్యక్రమంలో తహసిల్దార్ రమాదేవి తో కలిసి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని తాసిల్దార్ రమాదేవి ప్రజలకు చదివి వినిపించి ప్రజలనుంచి దరఖాస్తులను స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన ప్రజాపాలన కార్యక్రమం చివరి రోజు కావడంతో భారీగా దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన పేదలందరిని గుర్తించి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాగమణి, విట్టలయ్య, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వివేక్, మాజీ ఉపసర్పంచ్ రవి సొసైటీ డైరెక్టర్ చెన్నయ్య గౌడ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా...

- ప్రజాపాలన దరఖాస్తులను పకడ్బందీగా పరిశీలించి నమోదు చేయాలి
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ
- దరఖాస్తుల ఆన్ లైన్ నమోదు ప్రక్రియ పరిశీలన



ఆన్ లైన్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/షామిర్ పేట్ మేజర్ న్యూస్(జనవరి,06): అభయ హస్తం ప్రజాపాలనలో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా పకడ్బందీగా ఆన్ లైన్‌లో నమోదు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో చివరి రోజైన శనివారం తూంకుంట మున్సిపాలిటీలో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజాపాలనలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను, ఆన్ లైన్ లో నమోదు ప్రక్రియను, కలెక్టర్ గౌతం డాటా ఎంట్రీ ఆపరేటర్ల వద్ద ఉండి ప్రత్యేకంగా పరిశీలించారు. అలాగే ప్రజలు తీసుకొచ్చి దరఖాస్తులను ఎలా నింపారు, ఎలాంటి పత్రాలు జత చేశారు తదితర వివరాలను ప్రజలను అడిగి తెలుసుకొని ప్రభుత్వం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు వచ్చే ఆరు పథకాల గురించి వివరించారు. అనంతరం కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నిర్వహిస్తున్న సభలలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను ఆన్ లైన్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 2023 డిసెంబరు 28వ, తేదీ నుంచి శనివారం (ఈనెల 6వ, తేదీ) వరకు నిర్వహించిన ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి డాటా ఎంట్రీ ఆపరేటర్లు పరిశీలించి పూర్తి సమాచారాన్ని జాగ్రత్తగా నమోదు (ఎంట్రీ) చేయాలని కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు.

దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ నెంబర్లతో పాటు దరఖాస్తుదారులు నింపిన సమాచారాన్ని ఆపరేటర్లు ఎంట్రీ చేసి అప్లోడ్ చేయాలని వివరించారు. ఈ దరఖాస్తులు ఈ నెల 6వ, తేదీ (శనివారం) నుండి ఈనెల 17వ, తేదీ లోగా దరఖాస్తుల వివరాలను ఆన్ లైన్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. అభయ హస్తం కింద దరఖాస్తులను ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో (షిఫ్టులలో) ప్రతిరోజు ఆపరేటర్ డేటాను ఎంట్రీ చేయాల్సి ఉంటుందని ఎంట్రీ చేసే సమయంలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని, ప్రతి దరఖాస్తు ఫారం ఆన్ లైన్ లో తప్పకుండా నమోదు చేయాల్సిందిగా కలెక్టర్ గౌతం, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, అధికారులు, సిబ్బందికి ప్రత్యేకంగా సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించామని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సహకారంతో పూర్తి స్థాయిలో విజయవంతమైందని కలెక్టర్ గౌతం తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తూంకుంట మున్సిపల్ కమిషనర్ జైత్ రామ్ నాయక్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జల్‌పల్లి బిఆర్ఎస్ పార్టీలో అసమ్మతి సెగ

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి06):జల్ పల్లి గులాబీ పార్టీలో ముసలం రానుందా.. అంటే అవున నే అంటున్నారు జల్ పల్లి గులాబీ నేతలు షర్ఫుద్దీన్ హమీద్, మొహమ్మద్ అంజాద్ ఖాన్.జల్ పల్లి బిఆర్ఎస్ నేతలు తమకు కార్యనిర్వాహనపై, పార్టీల కు సంబంధించిన కార్యక్రమాలపై ఎలాంటి సమాచా రం ఇవ్వడం లేదని అంటున్నారు జల్ పల్లి మున్సిపా లిటీ బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు షర్ఫుద్దీన్ హమీద్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అంజాద్ ఖాన్ లు.ఈ సందర్భంగా శనివారం పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీకి సంబంధించిన కార్యక్రమాల్లో తమకు సమాచారం ఇవ్వకుండా పక్షపాతం వహిస్తు న్నారన్నారు.గతంలో కూడా ఇలాగే వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని నియోజక వర్గాల నాయకుల సమావేశం జరగగా,తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదన్నారు.ఇలాగే తమ పట్ల పక్షపాతం వహిస్తే పార్టీలో కొనసాగాల వద్ద అని ఆలోచిస్తామన్నారు. కొన్నిసార్లు సమాచారం ఇచ్చిన... వేదికపై ప్రసంగిం చే అవకాశం ఇవ్వకుండా అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయాన్ని గతంలో నూ సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా



పోతుందన్నారు. రెండు దశాబ్దాలుగా పార్టీ కోసం పని చేస్తున్నామని గుర్తు చేశారు.

# సి.ఎం ఆదేశం అధికారులకు పట్టదా?

- రైతుబందు వచ్చిన పాసుబుక్కు నంబర్ వేయాలా?
- అయేమయంలో రైతులు
- ఉరగులు పరుగులతో సిబ్బంది?




మర్పల్లి మేజర్‌న్యూస్ (జనవరి06)

రైతుబందు వచ్చిన,పెన్షన్ వచ్చిన, ప్రభూత్వ పథకాలు వచ్చిన వాటిని వదిలి అవసరమైన వాటినే అభయహస్తం ఫారంలో ధరఖాస్తూ చేయాలనీ స్వయాన సిఎం ఆదేశించినా అధికారులు మొత్తం డాటా వేయాలని ఆదేశించడంతో ఇటు రైతులు,అటు కిందిస్థాయి సిబ్బంది అయేమయానికి గురవుతూ సతమత మవుతున్నారనే ఆరోపనలు మండలం వినిపిస్తూన్నాయి.మర్పల్లి మండలంలోని చాల మంది రైతులు పట్టదారు పాసుపుస్తకం నెంబరు వేయలేదనీ ఇప్పుడు డాటా ఫిలప్‌లో అవసరమని డాటా ఆపరేటర్లు చెప్పడంతో రైతులుమళ్లి పాసుపుస్తాకాల కోసం పరుగులు పెట్టడం మొదలెట్టారుఅధికారులు సరైనా ఆదేశాలు ఇవ్వకపోవడంతో లబ్దీదారులు ఇబ్బందు లకుగురవుతున్నారు.

# బీజేఎంసీలో మొత్తం 19366 దరఖాస్తుల స్వీకరణ

## – వెల్లడించిన కమిషనర్



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరే షన్ కార్యాలయ కౌన్సిల్ హాల్లో డాటా ఎంట్రీ చేస్తున్న దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 06): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను డేటా ఎంట్రీ చేపట్టారు. ఈ డేటా ఎంట్రీ బీజేఎంసీ కమిషనర్ శరత్‌చంద్ర పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో వచ్చిన దరఖాస్తులన్నింటిని క్లుప్తంగా పరిశీలించి అన్ని దరఖాస్తులను కంప్యూటర్‌లలో ఎంట్రీ చేస్తున్నామని అన్నారు. ఇలా ఎంట్రీ చేసిన దరఖాస్తులన్ని మున్సిపల్ శాఖ కార్యాలయానికి పంపిస్తామని వెల్లడించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో డిసెంబర్ 26 వ తేదీ నుంచి జనవరి ఆరవ తేదీ వరకు 19,366 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

# ఆకట్టుకున్న అంబేడ్కర్ నాటక ప్రదర్శన



నేదునూరులో అంబేద్కర్ నాటక ప్రదర్శన

కందుకూరు,మేజర్ న్యూస్ (జనవరి 06) అంబేద్కర్ జీవితంపై స్ఫూర్తివంతంగా జరిగిన నాటక ప్రదర్శన ఆకట్టుకుంది. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమి సౌజన్యంతో శుక్రవారం కందుకూ రు మండలం నేదునూరు గ్రామంలో అంబేద్కర్ జీవిత చరిత్రను సంఘం శరణం గచ్ఛామి పేరుతో ప్రదర్శించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దృశ్య కావ్యం లా నాటక ప్రదర్శన జరిగింది. పలు దృశ్యాలకు ప్రేక్షకులు కన్నీటిపర్యంతం అయ్యారు. అంబేద్కర్ బాల్యం, విద్యాభ్యాసం, వివాహం, నిమ్నజాతుల హక్కుల కోసం చేసిన పోరాటాలు, రాజ్యాంగ రచనతో పాటు దేశ సేవలను ఈ నాటకంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వైస్ ఎంపీపీ, కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా జిల్లా అధ్యక్షుడు గ్రామ పెద్దలు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఇబ్రహీంపట్నం డివిజన్ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

# సీఎంని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 6): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము తదితరులు కలిశారు. శనివారం హైదరా బాద్‌లోని జుబ్లీహిల్స్‌లోని నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకా ంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తన అన్న కుమారుడి జన్మదిన వేడుకలను రావాలని సీఎంను ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు.

# పేకాట ఆడుతున్న ఏడుగురు అరెస్ట్

- యాభై వేల రూపాయలు స్వాధీనం
- టాస్క్ ఫోర్స్ పోలీసులదాడి



తాండూరు మేజర్ న్యూస్:(జనవరి 6) తాండూరు,అంతారం గ్రామ చెరువు గుట్ట సమీపంలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం నాడు అరెస్ట్ వీరి నుండి యాభై వేల రెండు వందల అరవై రూపాయా లు స్వాధీనం చేసుకున్నారు వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈ దాడులు చేశారు అరెస్ట్ ఇన వారిని, స్వాధీనం చేసుకున్న డబ్బులను తాండూరు టౌన్ పోలీస్‌లకు అప్పగించినట్లు టాస్క్‌ఫోర్స్‌కు చెందిన ఒక అధికారి పేర్కొన్నారు.

# వికసించిన బ్రహ్మకమలం



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 6): కొడంగల్ మండల పరిధిలోని అప్పాయిపల్లి (ఎరన్‌పల్లి) గ్రామంలో శైలేష్‌సింగ్ ఇంటి ఆవరణలో శనివారం బ్రహ్మకమలం వికసించింది. అరుదైన బ్రహ్మకమలం వికసించడంతో గ్రామంలోని పలువురు చూసేందుకు ఆసక్తి కనబర్చారు. కుటుంబ సభ్యులు వికసించిన బ్రహ్మకమలంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కీసరగుట్ట ఆలయ చైర్మన్‌గా తటాకం నాగలింగం శర్మ ప్రమాణ స్వీకారం



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 06): కీసరగుట్ట శ్రీ భవాని శివదుర్గా సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ తటాకం నాగ లింగం శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులుగా తోటకూర వజ్రేష్ యాదవ్ లు విచ్చేసి ప్రమాణస్వీకారంచేపించారు. ప్రతి ఏటా ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్న కీసరకు చెందిన తటాకం కుటుంబసభ్యులలో ఒకరు ఏడాదిపాటు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలోదేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నాగ లింగం శర్మతో ప్రమాణ స్వీకారం శనివారం చేశారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, భక్తులు, బంధు మిత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో నాగలింగం శర్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనను మాజీ మంత్రి మల్లారెడ్డి, జడ్పీ ఛైర్మన్ శరత్ చంద్రారెడ్డి, తదితరులు సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

**స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి మల్లారెడ్డి, జడ్పీ ఛైర్మన్ శరత్ చంద్రా రెడ్డిలు:**

ఆలయ నూతన ఛైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, జడ్పీ ఛైర్మన్ శరత్ చంద్రా రెడ్డి శ్రీరామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు,వారు ప్రత్యేక పూజలలో పాల్గొన్న అనంతరం స్వామి వారి ఆశీ ర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు, ఎంపిపిలు, జడ్పీ టిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డ్ సభ్యులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు



దరఖాస్తు స్వీకరిస్తున్న నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 06): ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుల్క చర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజశేఖర్ గౌడ్, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, స్థానిక నాయకులు హరినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి, బోయిని కృష్ణయ్య,వెంకటేష్, కాకి శివకుమార్, పులింగ వెంకటేష్, అంబదాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గురై ఆవు మృతి



విద్యుత్ ఘాతంలో మృతి చెందిన ఆవు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 06):

విద్యుత్ ఘాతానికి గురై ఆవు మృతి చెందిన సంఘటన కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కుస్మసముద్రం గ్రామానికి చెందిన బైరం శ్రీనివాస్ అనే రైతు పొలంలో ఉన్నా కరెంటు తగిలి ఆవు అక్కడిక్కడే ప్రాణాలు వీడింది. కాయాకష్టంలో తోడుండే ఆవు చనిపోవడంతో రైతు కంటతడి పెట్టారు. ఆవు విలువ సుమారు 60 వేల వరకు ఉంటుందని ఆయన అన్నారు.బాధితుడికి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని వేడుకున్నాడు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంత

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి
- జుంటుపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సతీ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 06): తాండూరు నియోజకవర్గంలో ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రముగా వెదజల్లుతున్న జుంటుపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయన్ని తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి దర్శించుకున్నారు. ఉదయం ప్రత్యేక పూజా అర్చన అభిషేకం వేద మంత్రోచ్ఛనులతో దేవాలయం ప్రధాన అర్చకులు వాదిరాజ్ జోషి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి అనుగ్రహం అందరిపై ఉండాలని వేడుకున్నాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పవిత్ర పుణ్యక్షేత్రంగా వెలసిన శ్రీరాముడి క్షేత్రంలో దేవాలయం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. అభివృద్ధిపై దేవాదాయ శాఖ అధికారులకు కోసం పూర్తి నివేదికతో సమాచారం ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నారు. యాలాల మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అభిమాని లక్ష్మణ్ ,101 కొబ్బరికాయలతో మొక్కు తీర్చుకున్నారు. ఎమ్మెల్యేగా మనోహర్ రెడ్డి గెలుపొందితే 101 కొబ్బరి కాయలతో మొక్కు తీర్చుకుంటానని రాములవారికి మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చేర్మెన్ హనుమంతరావు, జుంటుపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి, టీపిసిసి కార్యదర్శి ధారాసింగ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## యూరోకిడ్స్ ప్రి స్కూల్ రెండవ వార్షికోత్సవం



మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 06): డి.బి.అర్ గార్డెన్ పర్వతపురంలో యూరోకిడ్స్ ప్రి స్కూల్ పీర్జాదిగుడ రెండవ వార్షికోత్సవ వేడుకలకు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్నా ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 06): మండలం లోని చెల్లపూర్ గ్రామంలో ఏబీఎన్ రిపోర్టర్ హన్మంతు నూతన గృహప్రవేశంలో దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ జడ్పిటిసి కోట్ల మైపాల్ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుజాత మోహన్ రెడ్డి సర్పంచ్ కిష్టమ్మ బాలరాజ్ మాజీ జడ్పిటిసి పకీరప్ప రైతు సమన్వయ జిల్లా మెంబర్ మల్లేష్ గుండె పల్లి సర్పంచ్ మధు బాలంపేట్ ఎంపీటీసీ సున్నపు వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

## హకీంపేట డిపో ఆర్టీసీ ఉద్యోగుల వనభోజనం కార్యక్రమం

- పాల్గొన్న ఆర్టీసీ డిప్యూటీ ఆర్.ఎం రాంరెడ్డి



శామీర్ పేట మేజర్ న్యూస్ (జనవరి 06): ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు హకీంపేట ఆర్టీసీ ఉద్యోగులు వనభోజన కార్యక్రమాన్ని రెండవ రోజు శామీర్‌పేట బస్ స్టేషన్ నందు నిర్వహించుకున్నారు. శనివారం శామీర్‌పేట బస్ స్టేషన్ నందు హకీంపేట బస్ డిపో మేనేజర్ బహుమతి, డిపో ఉద్యోగులు అందరూ కలిసి వనభోజనాలు ఏర్పాట్లు చేసుకున్నారు. డిప్యూటీ ఆర్.ఎం. రామ్ రెడ్డి మాట్లాడుతూ... ఆర్టీసీ ఎంప్లాయిస్ మధ్య మంచి భావనతోని అందరూ కలిసికట్టుగా పనిచేసే విధంగా కొనసాగాలనే ఉద్దేశం తో కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. తెలంగాణలో మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిపిఎం లు వెంకట్ రెడ్డి, భాస్కర్, అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, డిపో సెక్రటరీ గోపు శ్రీనివాస్, పవన్ కుమార్, తులసిరామ్, వినోద, రఘు, నిరంజన్, శ్రీనివాస్, హనుమంత్ రెడ్డి, రాములు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





మహేశ్వరం, మేజర్ న్యూస్ (జనవరి 6 ): మహేశ్వరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మందిరంలో ఎంపీపీ సునీత అంధ్యానాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహేశ్వరం మండలానికి సంభందించిన 32 మంది లబ్దిదారులకు, తుక్కుగూడ మునిసిపాలిటీకి చెందిన 28 మందికి సుమారు 60 లక్షల పై చిలుకు నిధుల చెక్కులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ....ఆడబిడ్డ పెళ్ళికి మేన మామ లాగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మానవీయ కోణంలో కళ్యాణాలక్ష్మి, షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.గతంలోనే మంజూరు అయిన కోడ్ రావటంతో ఆగిన చెక్కుల పంపిణీని నేడు చేపడుతున్నట్లు వెంటనే ఖాతాల్లో జమ చేసుకోవాలన్నారు. ఏడున్నర ఏళ్లలో మహేశ్వరం మండలం లో 2345 మందికి 20 కోట్ల 65 లక్షల 75 వేల రూపాయలు ఈ పథకం కింద అందించినట్లు తెలిపారు.ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా కుల,మత,ప్రాంత,రాజకీయాలతో సంభంధం లేకుండా నేరుగా లబ్దిదారులకు అందించినట్లు తెలిపారు.16 వేల మందికి మహేశ్వరం నియోజకవర్గములో అందించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు,మానవీయ కోణంలో ఆలోచించి, దూర దృష్టితో పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఈ పథకం కేసీఆర్ గారు శ్రీకారం చుట్టారన్నారు.తద్వారా సమాజంలో భారీగా మార్పులు వచ్చాయన్నారు. బాల్య వివాహాలు పూర్తిగా తగ్గిపోగా,యూనివర్సిటీ లు అమ్మాయిలతో నిండాయన్నారు. కాకతీయ, ఉస్మానియా, తెలంగాణ, యూనివర్సిటీ లు 70 నుంచి 80 శాతం వరకు పూర్తిగా అమ్మాయిలతో నిండిపోయాయన్నారు.అదేవిధంగా ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా ఆడబిడ్డ ల గౌరవం పెంచేందుకు కృషి చేసామని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిపోయాయని,విద్యార్థులకు కేసీఆర్ ప్రవేశపెట్టిన ఆల్పాహారా పథకం కూడా దేశ వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో అమలు చేయాలని ఆలోచిస్తుందని తెలిసిందని,ఇది ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు.కేసీఆర్ కిట్,న్యూట్రిషన్ కిట్లు ద్వారా కూడా ప్రభుత్వ ఆస్పత్రులల్లో ప్రసవాలు పెరిగాయని అన్నారు.ప్రజలందరికి నూతన సంవత్సర,రానున్న సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.రానున్న కాలంలో లక్షతో పాటు తులం బంగారంతో కళ్యాణాలక్ష్మి,షాది ముబారక్ చెక్కులు అందుకుంటారని ఆశిస్తున్నట్లు సబితమ్మ తెలిపారు.ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి ,తహశీల్దార్ మహమ్మద్ అలీ,ఎంపీటీసీలు పోతార్ల సుదర్శన్ యాదవ్, హనుమ గళ్ళ చంద్రయ్యా,నాయకులు కర్రోళ్ల చంద్రయ్య మునగాపాటి నవీన్ , దోమ శ్రీనివాస్ రెడ్డి,లబ్దిదారులు,అధికారులు పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో అక్షింతలు పంపిణీ



గండిపేట్, మేజర్న్యూస్ (జనవరి 06) : శ్రీ అయోధ్య రాములవారి ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా రాముల వారి అక్షింతలు నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి గ్రామంలో ఇంటి ఒటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బక్కని సాయికుమార్ పాల్గొని పంపిణీని దగ్గరుండి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్సింగ్, మన్నె సురేష్, కార్తీక్, వేణు, డీ.రాజు, బబ్లు, బక్కని తన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో ముగిసిన ప్రజా పాలన కార్యక్రమం



గండిపేట్, మేజర్న్యూస్ (జనవరి 06) : ఖానాపూర్‌లో 12 వ, 13 వ వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు పథకాలు ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో విజయవంతంగా పూర్తయ్యింది. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దపుల్లి కిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలను దృష్టిలో ఉంచుకొని ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి రాకేష్, బిల్‌కలెక్టర్ రవీందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ డి.రవి, మంగలి మంజుల, మున్సిపాలిటీ సిబ్బంది పి.మల్లేష్, ఆర్.లక్ష్మయ్య, కే.సురేష్, కే.రాజు, ఎం.నాగేష్, ఎం.చంద్రకళ, విద్యుత్ సిబ్బంది ఎం.పరమేష్, జీ.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తులను ఆన్ లైన్‌లో నమోదు చేయాలి

### రంగారెడ్డి జిల్లా పరిషత్ సీఈవో దిలీప్





ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న అభయహస్తం ప్రజాపాలన దరఖాస్తులను ఈ నెల 17 వరకు ఎటువంటి తప్పులు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని రంగారెడ్డి జిల్లా జడ్పీ సీఈవో దిలీప్ కుమార్ అన్నారు. శనివారం ఆమనగల్లు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు ప్రక్రియను ఈనెల 17వ తేదీ వరకు పూర్తి చేయాలని అన్నారు. ఎంట్రీ చేసిన దరఖాస్తులు గల్లంతు కాకుండా పూర్తి బాధ్యతతో భద్రపరచాలన్నారు. దరఖాస్తులలో ఏమైనా అనుమానాలు ఉంటే వెంటనే దరఖాస్తుదారునికి ఫోన్ చేసి వివరాలను సేకరించాలని సూచించారు. ఫోను రేషన్ కార్డు, ఆధార్ కార్డు నెంబర్లు పక్కగా నమోదు చేయాలని, రోజుకు రెండు షిఫ్టులలో పది మంది చొప్పున పగలు రాత్ర పనిచేసి వేగవంతంగా పనులను పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట ఆమనగల్లు ఎంపీడీవో ఫారుఖ్ హుస్సేన్, తాహసిల్దార్ లలిత, ఎంపీ ఓ శ్రీలత మండల ప్రజా పరిషత్ సిబ్బంది ఉన్నారు.



గండిపేట్, మేజర్న్యూస్ (జనవరి 06) : శ్రీరామ జన్మభూమి అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఇంటింటా అక్షింతలు వితరణ కార్యక్రమాన్ని తిరుమలహిల్స్ గంధంగూడలో ఘనంగా నిర్వహించారు.

## కెఎల్‌ఆర్‌కు శ్రీరాముని అక్షింతలు అందజేసిన శ్రీకాంత్ రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 06): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వామి వివేకానంద సేవ సమితి అధ్యక్షుడు ఈర్లపల్లి శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి అయోధ్య రామయ్య అక్షింతలు అందజేశారు. శనివారం లక్ష్మారెడ్డి ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి అక్షింతలు అందజేసి, శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదన్ పాల్ రెడ్డి,జగదీష్, దిలీప్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో 18వేల దరఖాస్తులు



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 06): రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం 6 గ్యారంటీల పథకంలో భాగంగా ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ శని వారం వరకు పూర్త యింది. కందుకూరు మండలంలో 35 గ్రామ పంచాయతీల నుండి 18420 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. నేదునూరులో దరఖాస్తుల స్వీకరణలో భాగంగా వైస్ ఎంపీపీ శమంతా ప్రభాకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి అఫ్జల్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి06):అతి ప్రాచీనమైన మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం శనివారం దేవాదాయ శాఖ అధికారులు లెక్కించారు.దేవాదాయ శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్, ఈవో మురళీకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్, సభ్యులు పద్మ శంకర్ గౌడ్, సహదేవ్, కృష్ణ, అశోక్ ముదిరాజ్, గ్రామ నాయకులు నిమ్మల నరేందర్ గౌడ్, స్వామి, వీరేందర్ తదితరుల ఆధ్వర్యంలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు.సుమారు నాలుగు నెలలకు సంబంధించి ఆగస్టు 21వ తేదీ నుంచి ఇప్పటివరకు స్వామివారికి భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం 1,18,354 రూపాయలుగా వెల్లడయిందన్నరూ.

## ఆర్టీసీ కండక్టర్‌కు చేయూత

★ తోటి కార్మికులు రూ. 17వేలు ఆర్థిక సాయం



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 06) : మండలంలోని నోముల గ్రామానికి చెందిన ఆర్టీసీ బస్ కండక్టర్ నల్ల లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యానికి గురై, ఇంటి వద్దే విశ్రాంతి తీసుకోవడంతో ఆర్థిక ఇబ్బందిని గమనించిన తోటి కండక్టర్‌లు శనివారం లక్ష్మణ్‌ని కలిసి పరామర్శించారు. అనంతరం రూ. 17వేలు ఆర్థిక సాయం, ఒక క్వింటాలు బియ్యాన్ని అందజేశారు. లక్ష్మణ్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు దూసరి జంగయ్య, భర్తల శ్రీశైలం, పల్లాటి రాజు, మరియాల శ్రీనివాస్, ఎర్ర శేఖర్, కసరమోని రమేష్, చిట్టె రమేష్ తదితరులు ఉన్నారు.

## కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను సన్మానించిన పాపిశెట్టి రాము దంపతులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 6 : అంతర్జాతీయ కరాటే పోటీల్లో గట్టుఇప్పల పల్లి గ్రామానికి చెందిన మహేష్ గోల్డ్ మెడల్ సాధించారు. కడ్తాల్ మండల పరిధిలోని ముద్విన్ గ్రామానికి చెందిన మాస్టర్ సతీశ్ కుమార్ కరాటే పోటీల్లో రాణించి సిల్వర్ మెడల్ సాధించాడు. ఢిల్లీల్లో రెండు రోజులపాటు నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో వెండి పతకం కూడా సాధించినట్లు వారు పేర్కొన్నారు. ఈ అంతర్జాతీయ కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రముఖ సంఘ సేవకర్త పాపిశెట్టి శ్వేత రాము దంపతులు ఆయన నివాసంలో శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.